

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

శనివారం,4 అక్టోబర్ 2025

8 పేజీలు


## అంగరంగ వైభవంగా
# 'కాళ్ల' వారి పెళ్లి సందడి

**ప్రత్యేక అతిధులుగా హాజరైన 'సూర్య' అధినేతలు నూకారపు సూర్య ప్రకాశ రావు, పద్మజ**





**రాజమండ్రి/ఏలూరు,సూర్యప్రత్యేకప్రతినిధి :** రాజమహేంద్రవరంలోని టీటీడీ కల్యాణ మండపంలో శుక్రవారం రాత్రి 'నేటి దినపత్రిక సూర్య' డైరెక్టర్ కాళ్ల రామచంద్ర రావు, వెంకట మహాలక్ష్మిల కుమారుడు, నూతన వధూవరుడు ఆదిత్య, నూతన వధువు సాహిత్య వివాహానికి రాష్ట్రంనలుమూలల నుండి 'సూర్య' కుటుంబ సభ్యులు, బంధువులు,స్నేహితులు, పెళ్లి కుమార్తె తరపున బంధువులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ప్రత్యేక అతిథులుగా సూర్య చైర్మన్

- తరువాయి 2లో..

# కన్నుల పండుగగా దసరా వేడుకలు

**- జమీందారుల వారసులతో కలిసి వేడుకలు ప్రారంభించిన మంత్రి పార్థసారథి**





**నూజివీడు,మేజర్‌న్యూస్ :** చారిత్రక ప్రాధాన్యత కలిగిన నూజివీడులో దసరా వేడుకలుకనులపండుగగా జరిగాయి.దసరా వేడుకల నిర్వహణలో నూజివీడు రెండో మైసూర్‌గా ప్రఖ్యాతి చెందింది. మైసూర్‌లో జరిగే దసరా వేడుకల మాదిరిగానే నూజివీడులో కూడా దసరా వేడుకలను నూజివీడు జమిందారులు గత దశాబ్దాల కాలం నుండి నిర్వహిస్తున్నారు. స్థానిక ఉయ్యూరు ఎస్టేట్ ప్రాంగణంలో జమిందార్ వారసులు మేక మెహర్రామ్ వెంకటాద్రి అప్పారావుతో కలసి రాష్ట్రమంత్రికొలుసు పార్థసారథి దంపతులు గురువారం రాత్రి జమ్మి చెట్టుకు పూజచేసి, జమ్మి కొట్టి దసరా వేడుకలను ప్రారంభించారు. నూజివీడు దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా కనుల పండుగగా జరిగాయి. నూజివీడు స్పోర్టింగ్ క్లబ్,శ్రీ కోట మహిషాసుర మర్దని అమ్మవారి దేవాలయం, శ్రీ గంగానమ్మ దేవాలయం,శ్రీకంచి కామాక్షి అమ్మవారి దేవాలయం ఆధ్వర్యంలో పలు ప్రదర్శనలు జరిగాయి.గురువారం రాత్రి ప్రారంభమైన ఈ వేడుకలు శుక్రవారం ఉదయం వరకు జరిగాయి. కోలాటం భజన చిత్ర విచిత్ర వేషాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. నూజివీడులో జరిగే దసరా ఉత్సవాలను తగ్గించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

- తరువాయి 2లో..

## ఇక సంస్థాగత
# వ్యూహం

- పల్లె నుండి పట్నం వరకు దిద్దుబాటు
- ఎమ్మెల్యేలకు మరిన్ని భాద్యతలు
- స్థానిక ఎన్నికల పోరుకు ముందే సిద్ధం
- జనసేన సరి కొత్త అడుగులు

**ఏలూరు,సూర్య ప్రతినిధి :** స్థానిక ఎన్నికలు నాటికి పార్టీ సంస్థాగతంగా బలపడే దిశగా జనసేన సిద్ధమవుతోంది. కూటమిలో కొన సాగుతూనే మరింతగా స్వతంత్రంగా పార్టీ నిలదొక్కుకోవాలనే ప్రయత్నం లోఉంది. ఇప్పటికే పార్టీ అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్,పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు పూర్తి దృష్టి పెట్టారు. ఎట్టి పరిస్థితిల్లో స్థానిక ఎన్నికల్లో కూడా తమ సత్తా ప్రదర్శించాలని ఆ పార్టీ భావిస్తోంది.అయితే ఇప్పటికే ఉమ్మడి పశ్చిమ గోదావరిలో తమకున్న బలగం

- తరువాయి 2లో..

# ఏలూరు జిల్లాకు 2 రాష్ట్ర స్థాయి, 51 జిల్లా స్థాయి స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు

- 6న రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీతలకు సీఎం,డిప్యూటీ సీఎంచే ప్రధానం
- అదేరోజు జిల్లా స్థాయిలో 51 అవార్డుల ప్రధానం
- అవార్డుల వివరాలు పాత్రికేయుల సమావేశంలో వెల్లడించిన కలెక్టర్ వెట్రి సెల్వి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో అత్యుత్తమ స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను 2 రాష్ట్రస్థాయి ,51 జిల్లా స్థాయి స్వర్ణాంధ్ర-స్వచ్ఛంద్ర అవార్డులు సాధించామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులోజిల్లా సాధించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛంద్ర-2025 అవార్డుల వివరాలను గురువారం పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛంద్ర కార్యక్రమంలో జిల్లాలో ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణ, బహిరంగ ప్రదేశాలలో పరిశుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, (పునర్వినియోగం తగ్గించు రీసైకిల్), స్థిరమైన పద్ధతులలో కొత్తప్రమాణాలతో పారిశుద్ధ్య

- తరువాయి 2లో..

# ప.గో.జిల్లాకు రాష్ట్రస్థాయిలో 1, జిల్లా స్థాయిలో 49 స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు

**- 6న జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ప్రజా ప్రతినిధుల జిల్లా అధికారుల సమక్షంలో అవార్డు గ్రహీతలకు సత్కారం**



**భీమవరం,మేజర్‌న్యూస్:**పశ్చిమగోదావరి జిల్లా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల నిర్వహణలో ఒక రాష్ట్రస్థాయి, 49 జిల్లా స్థాయి స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు కైవసం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. భారతదేశంలోనే ఒక రాష్ట్రం 17 అవార్డు విభాగాలలో ఇటువంటి సమగ్ర శుభ్రత సర్వేను నిర్వహించడం ఇదే తొలిసారి అన్నారు. పారిశుధ్య కార్యకలాపాలలో అత్యుత్తమ పనితీరును గుర్తిస్తూ భారత ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల తరహాలో రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను ప్రకటించింది అన్నారు. 17 విభాగాల్లో నిర్వహించిన సర్వేలో అవార్డు గ్రహీతలను ఎంపిక చేయడం జరిగిందని,వాటిలో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, బహిరంగ ప్రదేశాలలో పరిశుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, పునర్వినియోగం తగ్గించు రీసైకిల్,

- తరువాయి 2లో..

# ప.గో.జిల్లాకు రాష్ట్రస్థాయిలో 1, జిల్లా స్థాయిలో 49 స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు

మొదటిపేజి తరువాయి

స్థిరమైన పద్ధతులలో కొత్త ప్రమాణాలు, తదితర విభాగాలు ఉన్నాయన్నారు.ఈ అవార్డులు ఎంపికలో స్వచ్ఛ మునిసిపాలిటీలు, స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ పాఠశాలలు, స్వచ్ఛ ఆసుపత్రులు, స్వచ్ఛ కార్యాలయాలు, స్వచ్ఛ రైతు బజార్లు, స్వచ్ఛ బస్ స్టేషన్లు, స్వచ్ఛ పరిశ్రమలు మొదలైన వివిధ వర్గాలను కవర్ చేయడం జరిగిందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు 2025 రేటింగ్, ర్యాంకింగ్ ఎంపిక స్వీయ అంచనా, జిల్లా అధికారుల ధ్రువీకరణ, రాష్ట్ర స్థాయి మూడు దశలలో నిర్వహించడం జరిగిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా తొలి దశ స్వీయ అంచనాలో 1,20,057 కేంద్రాలు పాల్గొన్నాయని, వాటిలో 1,12,833 కేంద్రాలను రెండవ దశ జిల్లా స్థాయిలో ధ్రువీకరించడం జరిగిందని, వీటిలో మూడో దశలో 69 రాష్ట్ర స్థాయిలో, 1,257 జిల్లా స్థాయి నామినేషన్లను అవార్డులకు పరిశీలించడం జరిగిందని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు 2025 రాష్ట్రస్థాయి అవార్డులను అక్టోబర్ 6న నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రస్థాయి అవార్డు రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా జిల్లా స్థాయి అవార్డు విజేతలకు జిల్లా ఇన్‌చార్జ మంత్రి, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారుల సమక్షంలో సత్కరించి అందజేయడం జరుగుతుందన్నారు.

రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డు గ్రహీతలు తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర స్థాయి అవార్డు కింద బెస్ట్ స్వచ్ఛత వారియర్స్ విభాగంలో బొబ్బిలి రామాంజనేయులను ఎంపిక చేయడం జరిగింది.–జిల్లాస్థాయి అవార్డులు –బెస్ట్ స్వచ్ఛత గ్రీన్ అంబాసిడర్స్ విభాగంలో ఎంపికైన వారిలో ఉండి మండలం వేంద్రం గ్రామపంచాయతీ కోనాల ఆనందరావు, మహదేవపట్నం గ్రామపంచా యతీ పి.దాసు, తణుకు మండలం తేతలి గ్రామపంచాయతీ బట్చల రామచంద్రం,పాలకొల్లు మండలం చింతపర్రు గ్రామపంచాయతీ సోమదుల దుర్గాప్రసాద్, తాడేపల్లిగూడెం మండలం పెద్ద తాడేపల్లి కండెల్లి రాములు ఉన్నారు.బెస్ట్ స్వచ్ఛత ఎన్జీవోస్ విభాగంలో ఎంపికైన వారిలో భీమవరం శ్రీ విజ్ఞాన వేదిక చెరుకువాడ శ్రీరంగ సాయి,ప్రశాంతి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ కంతేటి వెంకటరాజు,కాళ్ల మండలం పెద్ద అమిరం పెద్దమి రామ్ వివేకానంద సేవాసమితి డి.నారాయణ రాజు ఉన్నారు.బెస్ట్ స్వచ్ఛత వారియర్స్ విభాగంలో ఎంపికైన వారిలో తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ మల్లిపూడి ముత్యాలు, పాలకొల్లు మున్సిపాలిటీ ఆకులు వెంకటరమణ, తణుకు మున్సిపాలిటీ తణుకు లక్ష్మి, ఆకివీడు మున్సిపాలిటీ బంగారు శ్యాంబాబు ఉన్నారు.

స్వచ్ఛ అంగన్వాడీలు విభాగంలో ఎంపికైన వారిలో తణుకు మండలం కోనాల అంగన్వాడి డి.లక్ష్మీ సుజాత, నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం అంగన్వాడి దెందుకూరి విజయలక్ష్మి, పాలకోడేరు మండలం మైపా అంగన్వాడి కె.జ్యోతిలక్ష్మి, భీమవరం మండలం రాయడం అంగన్వాడి సిహెచ్ మహాలక్ష్మి, ఇనుమంత్ర మండ లం సోమరాజు ఇల్లిందలపర్రు అంగన్వాడి దొమ్మేడి కనకదుర్గ ఉన్నారు. బెస్ట్ బస్ స్టేషన్స్ విభాగంలో ఎంపికైనవాటిలో నరసాపురం బస్ స్టేషన్.స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయాలు విభాగంలో ఎంపికైన వాటిలో నెల్లిమర్ల నగర పంచాయతీ, నరసాపురం సబ్ కలెక్టర్ ఆఫీస్, చిన్న అమిరం గ్రామపంచాయతీ ఉన్నాయి. స్వచ్ఛ గ్రామ పంచాయతీల విభా గంలో ఎంపికైన వాటిలో ఆకివీడు మండలం సిద్దాపురం గ్రామపం చాయతీ, తణుకు మండలం తేతలి గ్రామపంచాయతీ, పాలకోడేరు మండలం వేంద్ర గ్రామపంచాయతీ, ఉండి మండలం వాంద్రం గ్రామపంచాయతీ, పాలకోడేరు మండలం విస్సాకోడేరు గ్రామపంచాయతీ ఉన్నాయి.

స్వచ్ఛ ప్రభుత్వ హాస్పిటల్స్ విభాగంలో పాలకొల్లు మండలం లంకలకోడేరు పిహెచ్సి,తణుకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, జిఏడి వెంప ఉన్నాయి. స్వచ్ఛ వసతి గృహాల విభాగంలో నర్సాపురం ఎస్.డబ్ల్యూ కాలేజ్ బాయ్స్ హాస్టల్, గవర్నమెంట్ బిసి బాయ్స్ హాస్టల్ ఉన్నాయి.స్వచ్ఛ పరిశ్రమలు విభాగంలో ఎంపికైన వాటిలో భీమవరం మండలం రాయలం జగదీష్ మెరైన్స్ ప్రైవేట్ లిమిటెడ్, తుందుర్రు గ్రామం గోదావరి మెగా ఆక్వా ఫుడ్ పార్క్ ఉన్నాయి.స్వచ్ఛ మున్సిపాలిటీస్ విభాగంలో భీమవరం మున్సిపాలిటీ ఎంపిక అయ్యింది.స్వచ్ఛ రెసిడెన్షియల్ స్కూల్స్ విభాగంలో ఆచంట మండలం పెనుగొండ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం ఎంపికయింది.స్వచ్ఛ రైతు బజార్ ల విభాగంలో అత్తిలి రైతు బజార్ ఎంపికయింది. స్వచ్ఛ స్కూల్స్ విభాగంలో అత్తిలి గర్ల్స్ హై స్కూల్, వీరవాసరం జడ్పీహెచ్ స్కూల్, పాలకోడేరు జడ్పీహెచ్ స్కూల్, భీమవరం జే.ఎల్.బి మున్సిపల్ హై స్కూల్, వెంకట్రావు పాలెం ఎంపీపీ స్కూల్ ఎంపికయ్యాయి.స్వచ్ఛ ఎస్–ఎల్ఎఫ్ఎస్ విభాగంలో పాలకొల్లు మండలం క్రిస్టియన్ పేట, తాడేపల్లిగూడెం మండలం ఓల్డ్ టౌన్ హరిజనవాడ, నరసాపురం మండలం అరుంధతి పేట ఎంపికయ్యాయి. స్వచ్ఛ విలేజ్ ఆర్గనైజేషన్స్ విభాగంలో ఆకువీడు మండలం చిన్నమిల్లిపాడు, పాలకోడేరు మండలం గొల్లలకోడేరు, భీమవరం మండలం గొల్లవాని తిప్ప, అత్తిలి మండలం కొమ్మర, నరసాపురం మండలం సీతారామపురం నార్త్ ఎంపిక య్యాయి.ఈ వివరాలను సాసా పోర్టల్ %ష్ట్రజూం://ఖుఖు.ఖజూ.ప్రశీజ.అఅ% నుండి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు.స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు 2025 విజేతలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.రానున్న సంవత్సరాల్లో మరిన్ని ఎక్కువ అవార్డులను గెలవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

# ఏలూరు జిల్లాకు 2 రాష్ట్ర స్థాయి, 51 జిల్లా స్థాయి స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు

మొదటిపేజి తరువాయి

కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను 2 రాష్ట్రస్థాయి,51 జిల్లా స్థాయి స్వర్ణాంధ్ర–స్వచ్ఛంద్ర అవార్డులు సాధించామ న్నారు. జిల్లాలో స్వచ్ఛంద్ర అవార్డులకు గాను 17 విభాగాలలో 1,20,057 కేంద్రాలు పాల్గొనగా, 1317 జిల్లా స్థాయి నామినేషన్లు ఎంపికయ్యాయని,చివరికి 62 రాష్ట్ర స్థాయి అవార్డులకు పోటీ పడ్డారన్నారు. వాటిలో రాష్ట్ర స్థాయిలో 2 అవార్డులు,జిల్లా స్థాయిలో 51 అవార్డులు సాధించామన్నారు. రాష్ట్ర స్థాయి అవార్డులలో ఉత్తమ స్వచ్ఛ గ్రీన్ అంబాసిడర్‌గా జీలుగుమిల్లి మండలం పి.అంకంపాలెంకు చెందిన ఎన్. సూరమ్మ, స్వచ్ఛ రెసిడెన్షియల్ పాఠశాలగా విప్పలపాడు లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ఎంపికైందన్నారు.

జిల్లా స్థాయి అవార్డులలో ఉత్తమ స్వచ్ఛ పురపాలక సంఘంగా జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం, స్వచ్ఛ గ్రామ పంచాయతీలుగా జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెం, కొయ్యల గూడెం మండలం కన్నాపురం,ముసునూరు మండలం సూరేపల్లి, నిడమర్రు మండలం ఛానమిల్లి, ఉంగుటూరు మండలం చేబ్రోలు గ్రామ పంచాయతీలు ఎంపికయ్యా యన్నారు. ఉత్తమ స్వచ్ఛ స్లం లెవెల్ ఫెడరేషన్స్‌గా జంగారెడ్డి గూడెంలో ఇందిరా క్రాంతిపథం,ఏలూరులోని ఆదర్శ 2 స్లం సమాఖ్య,నూజివీడులో రాజీవ్ సమాఖ్య లు, ఉత్తమ స్వచ్ఛ రైతు బజార్ గా కలిదిండి రైతు బజార్,ఉత్తమ స్వచ్ఛ విలేజ్ ఆర్గనైజేషన్స్ విభాగంలో కలిదిండి మండలం సానరుద్రవరం ,కామవరపుకోట మండలం కాళ్లచెరువు, మండవల్లి మండలం పెరికేగూడెం, నూజివీడు మండలం వెంకటాయపాలెం, ఉంగుటూరు మండలం వెల్లమిల్లి విలేజ్ ఆర్గనైజేషన్స్ అవార్డులు సాదించాయన్నారు. ఉత్తమ స్వచ్ఛ బస్ స్టేషన్ గా ఏలూరు బస్ స్టేషన్, ఉత్తమ స్వచ్ఛంద సంస్థల విభాగంలో రెడ్ క్రాస్ సొసైటీ, మానవతా ,పరివర్తన్ సంస్థలు, అవార్డులు సాదించాయన్నారు. ఉత్తమ స్వచ్ఛ ఆసుపత్రులుగా ఉంగుటూరు మండలంలోని కాగుపాడు పిహెచ్సి, భీమడోలు సిహెచ్సి,చాట్రాయి మండలం చిత్తాపూర్ లో ప్రభుత్వ ఆసుపత్రి, ఉత్తమ స్వచ్ఛ పాఠశాలలుగా కలిదిండి మండలంలోని ఆరుతీగలపాడు జిల్లా పరిషత్ హైస్కూల్, జంగారెడ్డిగూడెంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ఏలూరులోని పాండురంగ స్పెషల్ మునిసిపల్ ప్రైమరీ స్కూల్, నూజివీడు మండలం ఈస్ట్ దిగవల్లిలోని ఎంపిపి పాఠశాల, వేలేరుపాడు మండలంలోని కెజిబివి పాఠశాలకు అవార్డులు పొందాయన్నారు. ఉత్తమ స్వచ్ఛ అంగన్వాడీ కేంద్రాలుగా ద్వారకాతిరుమల మండలం తిరుమలపాలెం,భీమడోలు మండలం అంబర్ పేట, ఏలూరు, చింతలపూడి, దెందులూరు మండలం కొవ్వలి లోని అంగన్వాడీ కేంద్రాలు, స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయాలుగా ఏలూరు నగరపాలక సంస్థ, ఏలూరులోని జిల్లా పరిషత్ కార్యాలయం, మైనారిటీస్ సంక్షేమ శాఖ కార్యాలయాలు, స్వచ్ఛ పరిశ్రమల విభాగంలో నవభారత్ ఆగ్రో ప్రొడక్ట్స్ కంపెనీలు అవార్డులు సాదించాయన్నారు. ఉత్తమ స్వచ్ఛ ఎంఎస్ఎంఈ విభాగంలో ఏలూరులోని గ్రోవెల్ ప్రొసెసర్స్ ప్రైవేట్ లిమిటెడ్, పైప్లైన్ ఇంఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీలు, ఉత్తమ స్వచ్ఛ హాస్టల్స్ విభాగంలో నిడమర్రు మండలంలోని పెదనింద్రకొలను లోని సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్, ఏలూరులోని ప్రభుత్వ బిసి బాలికల హాస్టల్–2, బుట్టంగూడెం మండలంలోని లంకపల్లిలోని జిటిడబ్ల్యూ బాలికల ఆశ్రమ పాఠశాల, ఉత్తమ స్వచ్ఛ రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో బుట్టగూడెం మండలం అంతర్వేదిగూడెంలోని జిటిడబ్ల్యూ బాలుర ఆశ్రమ పాఠశాలలు అవార్డులు పొందాయన్నారు.

ఉత్తమ స్వచ్ఛ పారిశుధ్య కార్మికులుగా ఏలూరులోని సాక భాస్కరరావు, కొడవకంటి సునీత,జంగారెడ్డిగూడెంలో దోసూరి మంగమ్మ, చింతలపూడిలో ఎస్. వర కుమార్ లు,ఉత్తమ స్వచ్ఛ గ్రీన్ అంబాసిడర్‌లుగా చేబ్రోలుకు చందిన ఎల్. ప్రసాదరావు, సింగగూ డెం నకు చెందిన శీకాకాలు పుల్లయ్య కు,వేదాంతపురం నకు చెందిన జొన్నకూటి యేసు, పోతురెడ్డిపల్లికి చెందిన రెడ్డి కొడనాల రామయ్యలు అవార్డులు సాధించారని కలెక్టర్ వెట్రిసెల్వి తెలియజేసారు.రాష్ట్ర స్థాయి అవార్డుగ్రహీతలకు ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఈనెల 6వ తేదీన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో అవార్డులు ప్రధానం జరుగుతుందని వివరించారు. అదేరోజు జిల్లాస్థాయి ఏలూరులో స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ప్రజా ప్రతినిధులు,అధికారుల సమక్షంలో అవార్డులు అందించి సత్కరించడం జరుగుతుందాని కలెక్టర్ తెలిపారు. జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, ప్రభృతులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా దసరా వేడుకలు

మొదటిపేజి తరువాయి

**– మాజీ ఎమ్మెల్యే 'చిన్నం' బహుకరించిన కిరీటంతో అలంకరణ**

–శ్రీ కోట మహిషాసుర మర్దని అమ్మవారికి మాజీ శాసన సభ్యులు చిన్నం రామకోటయ్య బంగారు కిరీటాన్ని బహూ కరించారు. చిన్నం రామకోటయ్య చేయించిన బంగారు కిరీట ంతో విజయదశమి రోజున అమ్మవారిని అలంకరించారు. మంత్రి కొలుసు పార్థసారథి, మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్యతో పాటు పుర ప్రముఖులు శ్రీ కోట మహిషాసుర మద్దని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఇక సంస్థాగత వ్యూహం

మొదటిపేజి తరువాయి

మరింత విస్తరించేందుకు అనువైన వాతావరణం ఉన్నందువల్ల ఆదిశగా అడుగులు వేస్తున్నారు.ఇదే జిల్లాలో ఏలూరు కార్పొరేషన్‌తో పాటు భీమవరం, పాలకొల్లు, తాడేపల్లి గూడెం, తణుకు నిడదవోలు, కొవ్వూరు, నరసాపురం, జంగారెడ్డిగూడెం, చింతలపూడి, ఆకివీడు నగర పంచాయతీలు ఉన్నాయి.ఇవి కాక నూజివీడు మున్సిపాల్టీ కూడా ఉంది.వీటికి తోడు 886 ఎంపీటీసీ లు, 48 జడ్పీటీసీ స్థానాలకు తోడు ఎలాగూ పంచాయతీ లు పెద్ద సంఖ్య లోనే ఉన్నాయి.వీటికి వచ్చే ఏడాది వరుసగా ఎన్నికలు జరగ బోతున్నాయి.

– మరింత బలపడి – ఉమ్మడి జిల్లాలో పార్టీసంస్థ గతంగా నిలదొక్కుకోవటానికి పార్టీ శ్రేణులు ను పరుగు పెట్టించాలని జనసేన భావిస్తోంది. ఈ మేరకు గత నెల లోనే పవన్ కళ్యాణ్ పార్టీ ముఖ్య లతో సమావేశం అయ్యారు. జిల్లాల వారీగా ఇంచార్జి లను నియమించాలని భావిస్తున్నారు. ఈలోపు పార్టీ ఏమ్మెల్యేలు, మంత్రులు, వివిధ కార్పొరేషన్‌ల భాద్యులను కలబోసి క్షేత్ర స్థాయిలో సంస్థాగతంగా మరింత నీలదొక్కుక ోవాలని వ్యూహంగా కనిపిస్తుంది. మంత్రిగా కందుల దుర్గేష్, ఏ మ్మెల్యేలుగా ధర్మరాజు, బొలిశెట్టి శ్రీనివాస్, బాలరాజు, నాయకర్, అంజిబాబు ఉన్నారు.

ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ గా అంజి బాబు, ప్రజా రవాణా జోనల్ చైర్మన్‌గా రెడ్డి అప్పల నాయుడు కొనసాగుతున్నారు. వీరందరికి కూడా తగు భాద్యతలు అప్పగించనున్నారు. అలాగే చురుకుగా ఉంటున్న కార్యకర్తలు కూడా ప్రజల మధ్య మరింత ఇమిడేలా జాగ్రత్త లు తీసుకో బోతు న్నారు.పార్టీ లో వస్తున్న ఈ మార్పులు రాజకీయ వర్గాల్లో సహజం గానే కొంత ఆసక్తి రేపుతున్నాయి.

# అంగరంగ వైభవంగా 'కాళ్ల' వారి పెళ్లి సందడి

మొదటిపేజి తరువాయి

నూకారపు సూర్య ప్రకాశ రావు, ఎడిటర్ నూకారపు పద్మజ, నూకారపు కుటుంబ సభ్యులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

**పేరుపేరునా పలకరింపు..**యువతకు భవిష్యత్తుపై సలహాలు కాగా 'కాళ్ల' వారి పెళ్లిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సూర్య పత్రిక అధినేత, బహుముఖ ప్రజ్ఞాశాలి నూకారపు సూర్యప్రకాశరావు పెళ్లికి వచ్చిన చిన్న, పెద్ద వారిని, ఆయన సోదరులను, యువతీ యువకులను ఆప్యాయంగా పలకరించారు. పెళ్లికి వచ్చిన పలువురు ఆయన వద్దకు వచ్చి పలకరించారు. ఆయన వారిని ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని, యోగ క్షేమాలు అడిగారు.

ప్రతి ఒక్కరూ పాజిటివ్ మైండ్ తో ఉండాలని, అప్పుడే ఆరోగ్యం బాగుంటుందని, ఆరోగ్యం బాగుంటే ఏ పనైనా చేయవచ్చు అని సలహాలు ఇచ్చారు. యువతి యువకులకు టెక్నాలజీ వైపు దృష్టి పెట్టాలని, క్వాంటం వాలి వంటి ప్రసిద్ధి చెందిన టెక్నాలజీదే భవిష్యత్తు అని అన్నారు. ఏ కోర్టులో పని చేస్తున్నావమ్మా అని ఒక లాయర్ ని ఆప్యాయంగా అడుగగా ఆమె వినయంగా సమాధానం ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశ్ రావు ను సూర్య చైర్మన్ సూర్య ప్రకాశ రావు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వివాహానికి వచ్చిన బంధువులను, స్నేహితులను, సూర్య పత్రిక కుటుంబ సభ్యులను డైరెక్టర్ రామచంద్ర రావు భోజనం చేసి వెళ్లమని, ప్రయాణాల్లో జాగ్రత్తగా ఉండాలని, రాత్రి ప్రయాణాలు సాధ్యమైనంత వరకు విరమించుకోవాలని సూచించి, అందరికీ వీడ్కోలు పలికారు.

# ఆంక్షలు లేకుండా వాహన మిత్ర అమలు చేయాలి




**ఇరగవరం,మేజర్ న్యూస్ :**ఆంక్షలు లేకుండా ఆటో కార్మికులకు వాహన మిత్ర అమలు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు కామన మునిస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం రేలంగిలో ఆటో కార్మికులు యూనియన్ సర్వసభ్య సమావేశం రేలంగి మెంటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ చదువుకున్నా ఉద్యోగాలు లేని నిరుద్యోగులు స్వయం ఉపాధి కోసం ఆటోలు నడుపుకొని జీవిస్తున్నారని అటువంటి కార్మికులపై శ్రీ శక్తి పథకం వలన రోడ్లు పడ్డారని అన్నారు. సంవత్సరం ఆరు మాసాల నుంచి అమలు కానీ వాహన మిత్ర పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 4 నుంచి అమలు చేయుటకు ముఖ్యమంత్రి ప్రకటించారని ఇది ఆటో కార్మికుల కళ్ళ నీళు తుడిచే ప్రయత్నమే అన్నారు. ముఖ్యమంత్రి ప్రకటన చూసి ఇప్పటికే ఆటో కార్మికులు వాహన మిత్ర కోసం ఈ సేవ కేంద్రంలలో దరఖాస్తులు చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం విధించిన ఆంక్షలు వల్ల వాహన మిత్ర పథకాన్ని పొందలేకపోతున్నారని అన్నారు.300 యూనిట్లు కరెంటు ను వాడుకున్నా , వాహన చలానా బకాయిలు ఉన్నా ఈ పథకం వర్తించదని అప్లికేషన్ను రిజెక్ట్ చేస్తున్నారని దీనివలన కార్మికులు మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని మునుస్వామి అన్నారు.

ఒకపక్క ప్రభుత్వము సంక్షేమ పథకంలో భాగంగా శ్రీ శక్తి పథకాన్ని అమలు చేయడం వల్ల ఆటోలు ఎక్కేవారు ప్యాసింజర్స్ లేక ఆదాయం లేక పస్తులతో కాలం గడుపుతున్నరని అన్నారు. ఇటువంటి సమయంలో బకాయిలు ఉన్న గవర్నమెంట్ కు చెల్లించవలసిన చలానాలు చెల్లించాలని మునిగే నక్కపై తాటి పండు పడినట్టుగా ఉన్నదని మునుస్వామి అన్నారు. రాష్ట్రంలో ఆరు లక్షల మంది ఆటో కార్మికులు ఆటోరంగంపై ఆధారపడి ఉన్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వము నుంచి ప్రతి ఆటో కార్మికునికి వడ్డీ లేని రెండు లక్షల రూపాయలు రుణం ప్రభుత్వం ఇవ్వాలని, ఆటోలు కొనుగోలు చేసుకొనుటకు బ్యాంకులు నుండి రుణాలను సబ్సిడీతో కూడిన రుణాలను ప్రభుత్వం మంజూరు చేయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గాలింకి శ్రీనివాసు ఎలిగంటి కృష్ణ, గౌడ్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్సికి 18 మంది వై.ఎన్.బి.ఇ.డి విద్యార్థులు ఎంపిక



**నరసాపురం, మేజర్ న్యూస్ :** స్థానిక జి వి ఆర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ – వై.ఎన్. బి.ఇ. డి కళాశాలలో బి.ఇ.డి.విద్యను అభ్యసించి, ఇటీవల జరిగిన డీఎస్సీ 2025 ఉపాధ్యాయ నియామక పరీక్షల్లో విజయాలు సాధించి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నియమితులైన 18 మంది పూర్వ విద్యార్థులకు కళాశాలవైస్ ప్రెసిడెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణరావు అభినందనలు తెలియజేశారు.శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విజయం కళాశాలకు గర్వకారణమని,మీ విజయాలు ప్రస్తుత విద్యార్థులకు ప్రేరణనిస్తాయని, మీరు మరలా మరింతమంది విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతారని ఆశీస్తూన్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ అందే రామ సతీష్, బిఈడి కళాశాల కరస్పాండెంట్ కానూరి స్వామి నాయుడు,కోశాధికారి పోలిశెట్టి శ్రీ రఘు రామారావు,కళాశాల యాజమాన్య సభ్యులు గన్నాబత్తుల వెంకట శ్రీనివాసరావు,బొరుసు సుబ్బారావు,డాక్టర్ కె ఎస్ నారాయణ వర్మ,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతపల్లి కనకారావు, అకాడమిక్ అడ్వైజర్ రంగినీడి వెంకట సుబ్బారావు, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పిట్టా శాంతి, వైస్ ప్రిన్సిపాల్ ముత్యాల కళ్యాణ రామకృష్ణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రాచన్న గూడెంలో వైభవంగా భవానీల ఇరుముడి



**జీలుగుమిల్లి,మేజర్న్యూస్ :** మండలంలోని రాచన్న గూడెం గ్రామంలో దసరా నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం పాత రామాలయం వద్ద ఏర్పాటుచేసిన దుర్గ భవాని అమ్మవారి సన్నిధిలో భవానీలు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారికి ప్రతిరోజు కుంకుమ పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద భవానీలు గ్రామస్తుల సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిం చారు. ఆదివారం అమ్మవారి ఊరేగింపు మేళతాళాలతో గ్రామ పురవీధులలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని పేరు బోయిన దాము తెలిపారు. భవానీలు విజయవాడ వెళ్లి దుర్గమ్మ తల్లిని దర్శించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనమా రామకృష్ణ. వీరంకి పుల్లారావు. తలగాని నరసింహారావు. ముత్యం రాంబాబు. అల్లి రమణయ్య. అల్లి రాంబాబు. అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి






– ట్రేస్ సంస్థ చైర్మన్ దొడ్ల ఆంజిలో

**ఏలూరు, మేజర్ న్యూస్:** దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం గురువారం స్థానిక వైయస్సార్ కాలనీలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో డిబిఆర్ సి కో – ఆర్డినేటర్ బలే సురేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ట్రేస్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్, జిల్లాబీజేపీ నాయకులు దిడ్ల యాంజిలో,ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాధ్యక్షులు జిజేఏ స్టీవెన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా దిడ్లయాంజిలో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమం ద్వారా ప్లాస్టిక్ రహిత సమాజం ఏర్పడాలని,ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించి ప్రకృతిని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటాలని కోరారు. ఏపీ ఎస్ టి ఎ రాష్ట్ర సహాధ్యక్షులు జి.జే.ఏ. స్టీవెన్ మాట్లాడుతూ గాంధీ జయంతి రోజున స్వచ్ఛతాహి సేవ ముగింపు కార్యక్రమం జరగడం చాలాసంతోషం అన్నారు.ఈ కార్యక్రమం అనంతరం కాలనీలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలతో పాటు,టీచర్ బాలిరెడ్డి యామిని తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్టి - సూపర్ సేవింగ్స్‌తో రైతులకు,ప్రజలకు ఊరట



**లింగపాలెం,మేజర్ న్యూస్ :** లింగపాలెం మండలం వ్యవసాయ అధికారి కార్యాలయంలో శుక్రవారం సూపర్ జిఎస్టి –సూపర్ సేవింగ్స్ కార్యక్రమం మండల టిడిపి అధ్యక్షులు గరిమెళ్ళ చలపతిరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం జీఎస్టీ స్లాబులను భారీగా తగ్గించి న నేపథ్యంలో వ్యవసాయ పరికరాలకు జీఎస్టీ రేట్లు ఏ విధంగా తగ్గించారో తెలియజేశారు. ముఖ్యంగా సాధారణ ప్రజల ,రైతుల జీవితాలను మెరుగుపరచడంపై ప్రభుత్వాలు దృష్టి సారించాయి .వ్యవసాయ నికి సంబంధించిన ఎరువులు పురుగుమందులు యంత్ర పరికరాలపై పన్నులు భారీగా తగ్గించడం వల్ల పేద మధ్యతరగతి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ టి.హేమలత, డిప్యూటీ ఎంపీడీవో ఏ సుందరి, వ్యవసాయ అధికారి వి ప్రదీప్ కుమార్, మండల తెలుగు రైతు అధ్యక్షులు మోరంపూడి మల్లికార్జునరావు,ఐటీడీపీ అధ్యక్షులు తాతిన రాధాకృష్ణ,వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ్ ఆంధ్ర అవార్డుకు ఎస్.ఇల్లిందిలపర్రు అంగనవాడి కేంద్రం ఎంపిక



**పెనుమంట్ర,మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల తరహాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను ఇస్తున్నట్లు స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ అవార్డులను ప్రకటించింది. ఈ అవార్డులకు పెనుమంట్ర మండలం సోమరాజు ఇల్లెందులపర్రు అంగన్వాడి కేంద్రం ఎంపికయింది. స్వచ్ఛత కార్యక్రమాల్లో అద్భుత ప్రతిభ కనపర్చిన స్వచ్ఛ మున్సిపాలిటీలు, స్వచ్ఛ గ్రామాలు, స్వచ్ఛ ఆసుపత్రులు స్వచ్ఛ పాఠశాలలు, స్వచ్ఛ అంగన్వాడీ కేంద్రాలు, స్వచ్ఛ రైతు బజార్లు, స్వచ్ఛ బస్టాండ్లు స్వచ్ఛ పరిశ్రమలు వివిధ కేటగిరిలో మొత్తం 21 క్యాటగిరిలో అవార్డులకు ఎంపిక చేశారు మూడు దశల్లో పరిశీలన అనంతరం డిజిటల్ విధానంలో అవార్డులు ఎంపిక చేయడం జరిగింది. ఆహ్లాదకరమైన వాతావరణం,కిచెన్ గార్డెన్, ఉత్తమ బోధన, స్త్రీ, శిశు పోషకాహార పంపిణీ వంటి అంశాలు పరిశీలించి అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిసింది. స్వచ్ఛ ఆంధ్ర అవార్డు ఈనెల ఆరో తేదీన ముఖ్యమంత్రికి చంద్రబాబు నాయు డు చేతులమీదుగా విజయవాడలో అంగన్వాడీ కార్యకర్త దొమ్మేటి కనకదుర్గ అందుకోనున్నారు. తమ అంగన్వాడి కేంద్రం స్వచ్ఛత అంగన్వాడిగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని ఆమె తెలిపారు.

## ఎల్బీచర్ల, తూర్పు తాళ్లు పిహెచ్ సిలను ఆకస్మిక తనిఖీ

**– జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి గీతా బాయి**



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్యశాఖ అధికారి జి గీతా బాయి శుక్రవారం మండలంలోని ఎల్.బి చర్ల,తూర్పుతాళ్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికముగా తనఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి, డెలివరీ, తదితర సేవలను పరిశీలించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూఆరోగ్య కేంద్రాలకు ఎక్కువమంది హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. వివిధ అవసరాల కోసం ఆసుపత్రికి వచ్చేవారు దగ్గర మర్యాదగా ప్రవర్తించి సేవలు అందించాలని సూచించారు. ఆర్సిహెచ్ అండ్ ఈహెచ్ఆర్ లక్ష్యములు 100 శాతం పూర్తి చేయాలనీ కాన్పులు ఎక్కువగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇతర అత్యవసర కేసులను సిహెచ్సినకు అవసరమైనవారిని తరలించాలని ఆదేశించారు. పీహెచ్ సి స్టాఫ్ నర్స్, సిహెచ్ఓ శ్రీనివాసరావు,హెచ్ ఈ నాగమణి,హెచ్ సి నాగమణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం

– ఎంపీ పుట్టా మహేష్ కుమార్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఆదాయం తగ్గితే ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడతారనే ఉద్దేశంతో వారిని ఆదుకునే ందుకు తీసుకువచ్చినదే 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకంఅని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు.

ఆటో డ్రైవర్లకు 15 వేలు ఆర్థిక సాయం అందించే పథకం ప్రారంభం సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇది దసరా పండగ సమయం అని, కొద్ది రోజుల్లో దీపావళి పండుగ కూడా రాబోతోందని, ఈ పండుగల సమయంలో ఆటో డ్రైవర్ల, క్యాబ్ డ్రైవర్ల కుటుంబాల్లో సంతోషం నింపేందుకు 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించే కార్యక్రమా నికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఈ నెల 4 నుంచీ 'ఆటో డ్రైవర్ సేవలో' పథకం ప్రారంభించిందన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం "వాహన మిత్ర" పథకం పేరుతో పదివేల రూపాయలు ఆటో డ్రైవర్లకు ఇచ్చేదనీ,అదే సమయంలో జరిమానాల పేరుతో అంతకు రెట్టింపు ఆటో డ్రైవర్ల నుంచి వసూలు చేసేదన్నారు. కానీ ఇప్పుడు అలాంటి వేధింపులు ఏమి లేవని చెప్పారు.

ఏ రోజు ఆటో నడపకపోయినా ఆ రోజు ఇంట్లో పూట గడవని పరిస్థితుల్లో నిరంతరం కష్టపడుతూ బతికే వృత్తి ఆటో డ్రైవింగ్ అని, ఆటో డ్రైవర్లలో 90 శాతం ఎస్సీ,ఎస్టీ,బీసీ కులాలవారే ఉంటున్నారని, వీరికి ఇప్పుడు కూటమి ప్రభుత్వం అందించే 15 వేల ఆర్థిక సాయం ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నట్లు చెప్పారు జిల్లా నుంచి 10,655 మందికి లబ్ధి పొందుతున్నారని,వీరిలో 9,193 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలవారే ఉన్నారన్నారు. ఈ సాయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఏలూరు జిల్లా ఆటో డ్రైవర్ల తరపున కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు ఎంపీ చెప్పారు.

# అభివృద్ధికి ప్రజలందరూ భాగస్వాములు కావాలి

– విప్ బొలిశెట్టి శ్రీనివాస్





**పెంటపాడు/తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధికి ప్రజలందరూ ఏకమై భాగస్వాములు కావాలని అప్పుడే రాష్ట్రం పురోభివృద్ధి చెందుతుందని రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.

శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి గ్రామీణ ఉపాధి హామీ 2.0 పథకం కింద పెంటపాడు మండలం జెట్లపాలెం, తాడేపల్లిగూడెం మండలం పడాల గ్రామంలో మంగలక్ష్మి కొరుకూటి వీరాస్వామికు మంజూరైన మినీగోకులంకు ఆయన శంకుసంస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో మండల వ్యాప్తంగా ఇప్పటికే 600 మినీ గోకులంలోను ఏర్పాటు చేస్తామని ప్రస్తుతం మరో 6 మినీ గోకులాలను ప్రారంభించనున్నామని ఆయన స్పష్టం చేశారు.కూటమి నాయకులు,గ్రామీణ ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం మరింత ముందుకు సాగాలని ఆయన కోరారు. పల్లెలు అభివృద్ధి చెందుతేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వంలో తలపెట్టిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై వ్యాపార దిశగా అభివృద్ధి చెందాలని ఆయన తెలిపారు. కూటమి నాయకులు ఈర్ష్య,ద్వేషాలను విడనాడి గ్రామాల అభివృద్ధికి చేయి చేయి కలిపిన నాడే గ్రామాభివృద్ధి సాధ్యం అని అన్నారు.

## కుక్క కాటుకు గురైన చిన్నారిని పరామర్శించిన ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** జీలుగుమిల్లిలో చిన్నారి కుక్క కాటుకు గురయ్యారని తెలుసుకున్న పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు హుటాహుటిన జీలుగుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చిన్నారి పరిస్థితిని చూసి చలించి పోయారు. అక్కడే ఉన్నా వైద్య అధికారులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. చిన్నారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. వీరితోపాటు జనసేన జిల్లా కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము ఆలయ కమిటీ చైర్మన్ చిర్రి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# మాజీ డిప్యూటీ సీఎం 'కొట్టు'కు బిజెపి నేత 'నరిసే' సవాల్

– అవినీతి పై నిజనిర్ధారణ కమిటీ వేద్దామా ?

– ఎవరు అవినీతికి పాల్పడ్డారో తేలుద్దాం !




**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌పై రాష్ట్రమాజీ మంత్రికొట్టు సత్య నారాయణ చేసిన అనుచిత వ్యాఖ్యలను బిజెపి జిల్లా మీడియా ఇన్చార్జ్ నరిసే సోమేశ్వరరావు తీవ్రంగా ఖండించారు.ఎమ్మెల్యేగా మంత్రిగా ఉన్నంత కాలం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిన విషయం ఇక్కడి ప్రజలకు బహిరంగ రహస్యమేనని ఆరోపించారు. బొలిశెట్టి శ్రీనివాస్ అందర్నీ కలుపుకొని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ సహకారంతో నియోజకవర్గాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, ఇతర అభివృద్ధి పనులకు 200 కోట్లకు పైగా నిధులు కేటాయించాలని దాన్ని తప్పుపడుతున్న కొట్టు వ్యాఖ్యలను నరిసే సోమేష్ తీవ్రంగా ఖండించారు. కొట్టు సత్యనారాయణ పదవి కాలంలో నియోజకవర్గంలో అభివృద్ధి లేకపోగా, విచ్చలవిడి అవినీతితో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు.

నరేంద్రమోడీ ప్రభుత్వం వస్తు సేవల పన్నులను తగ్గిం చడాన్ని హేళనచేస్తూ మాట్లాడిన తీరును ఖండించారు. అన్ని పార్టీలనాయకులు, పాత్రికేయులతో నిజ నిర్ధారణ కమిటీ వేసి తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఎవరు అవినీతికి పాల్పడ్డారో తేలుద్దామని కొట్టుకు సవాల్ చేశారు. కొంతమంది ఇస్తామన్న సొమ్మును నేరుగా గూడెం లోని అభివృద్ధి పనులకు ఇండోర్ స్టేడియం వంటి వాటికి బొలిశెట్టి శ్రీనివాస్ వినియోగిస్తున్నారని, సొమ్ము ను అయన తీసుకోవడం లేదని నరిసే స్పష్టం చేశారు. తమ సవాలును మాజీ మంత్రి కొట్టు స్వీకరిస్తే వెంటనే నిజనిర్ధారణ కమిటీ వేసి నిగ్గు తేల్చవచ్చని దీనికి సిద్ధమేనా అని ప్రశ్నించారు. బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ ఇటువంటి అసంబద్ధ విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సింగం జగపతి రామయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం సామాన్య పేద ప్రజలకు మేలు చేసే విధంగా జీఎస్టీ తగ్గించారని అన్నారు. పలువురు బిజెపి నాయకులు కొట్టు సత్యనారాయణ వ్యాఖ్యల పై తీవ్రంగా మండిపడ్డారు.

## శ్రీ జగదాంబ అమ్మవారిని దర్శించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** దసరా మహోత్సవాలు పురస్కరించుకొని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, జనసేన జిల్లా కార్యదర్శి అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్ జీలుగుమిల్లిలో వేంచేసి ఉన్న శ్రీ జగదాంబ అమ్మవారిని దర్శించుకున్నారు.గురువారం మండల కేంద్రం జీలుగుమిల్లిలో వేంచేసి ఉన్న శ్రీ జగదాంబ అమ్మవారి ఆలయం భక్తులతో కళకళలాడింది. జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాములకు, ఆలయ కమిటీ చైర్మన్ చిర్రి వెంకటేశ్వరరావు దగ్గరుండి అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో కొప్పుల దుర్గారావు ఉలవల ముత్యం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాయక్ కులస్తులకు ఎస్టీ సర్టిఫికెట్ల కోసం చేస్తున్న ధర్నా విరమణ



**కామవరపుకోట/జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్:** గత పది రోజులుగా నాయక్ కులస్తులు చేస్తున్న ఆందోళనను ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ గురువారం విరమింప చేశారు. కామవరపుకోటలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నాయక్ కులస్తుల ఆందోళన శిబిరములకు ఎమ్మెల్యే రోషన్ కుమార్ సందర్శించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మైదాన ప్రాంతంలో నివసించే నాయక్ కులస్తులకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇచ్చే విషయంలో ఉన్న ప్రతి స్తంభన తొలగించాలని శాసనసభ్యులను ఆందోళన కార్లు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయక్ కులస్తుల సమస్యల పై తాను శాసనసభలో ప్రస్తావించానని ప్రభుత్వ పరంగా న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. దాంతో గురువారం ఆందోళన విరమిస్తున్నట్లు నాయక్ కులస్తులు ప్రకటించారు.

## శ్రీశ్రీ ఎల్లమ్మ సన్నిధిలో ఎమ్మెల్యే బాలరాజు పూజలు

– వైభవంగా భవాని ఇరుముళ్ళు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** జీలుగుమిల్లిలో వేంచేసి ఉన్న శ్రీశ్రీ ఎల్లమ్మ తల్లి అమ్మవారి సన్నిధిలో భవానీలు ఇరుముళ్ళు కార్యక్రమంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, జనసేన కార్యదర్శి అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. గురువారం అమ్మవారి ఆలయంలో ఆలయ ధర్మకర్త కూసంపూడి మూర్తి రాజు ఆధ్వర్యంలో భవాని భక్తులు ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

దసరా మహోత్సవాల సందర్భంగా అమ్మవారికి శరన్నవరాత్రుల 9 అవతారాలలో భక్తులకు దర్శనమిచ్చారు భవానీలు ఇరుముడి సందర్భంగా కుంకుమ పూజలు నిర్వహించి, సాయంకాలం అమ్మవారి ముంగిట్లో బతుకమ్మ సంబరాలు వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. భవానీల ఇరుముళ్ళతో విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ వారి దర్శనం చేసి దీక్ష విరమణ చేయనున్నట్లు మూర్తి రాజు తెలిపారు. దసరా సందర్భంగా అమ్మవారి ఆలయం వద్ద గ్రామస్తులకు అన్న సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కోలాధర్మరాజు భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని అభివృద్ధి చేయాలి





– ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే బడేటి చంటి

ఏలూరు,మేజర్ న్యూస్: భగవంతునికి, భక్తులకు అనుసంధానంగా శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానాన్ని విశేషంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత నూతన ధర్మకర్తల మండలిపై ఉందని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరు నగరానికి మకుటాయమానంగా నిలిచే రామచంద్రరావుపేటలోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. గతంలో ఎన్నడూలేని విధంగా పెద్దసంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు,భక్తులు,అభిమానులు ఈ కార్యక్రమానికి హాజరుకావడంతో ఆలయ పరిసరాలు నిండి పోయాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బడేటి చంటి నూతన ధర్మకర్తల మండలికి సరికొత్త తరహాలో దిశా నిర్దేశం చేయడంతో పాటూ ప్లాస్టిక్ నిషేధంపై వారికి సరికొత్త ప్రణాళిక నిర్దేశించారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం కళ్యాణ మండపంలో శుక్రవారం ఉదయం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్‌గా పాలడుగు వెంకట రమాదేవి,ఇతర ధర్మకర్తల ప్రమాణస్వీకారోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ పాలడుగు వెంకట రమాదేవి, ఇతర ధర్మకర్తలతో ఎమ్మెల్యే బడేటి చంటి ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ దేవాలయం ధర్మకర్తల మండలికి పెద్ద ఎత్తున పోటీ ఏర్పడిందని, అయితే కూటమి నాయకులందరూ సహకరించడంతో భక్తిభావం కలిగిన వారికి ధర్మకర్తల మండలిలో అవకాశం కల్పించినట్లు చెప్పారు.నగరంలోని అన్ని ప్రధాన ఆలయాల చైర్మన్లు సమావేశమై కనీసం 50శాతం ప్లాస్టిక్ నిర్మూలన జరిగితే ఇది మిగిలిన వారికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు.ఆర్టీసి విజయవాడ జోన్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ దైవ చింతన కలిగిన వారికి ఆలయాల పాలక మండళ్లలో అవకాశాలు కల్పించినందుకు ఎమ్మెల్యే చంటికి అభినందనలు తెలిపారు. శ్రీవారి వారసునిగా 4వ సారి ధర్మకర్తగా ప్రమాణస్వీకారం చేసిన ఈతకోట శ్రీనివాసరావును ప్రత్యేకంగా అభినందించారు. మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ భక్తులకు మంచి సౌకర్యాలు కల్పిస్తూ దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేయాలన్నారు. ఆలయ నూతన చైర్మన్ పాలడుగు వెంకట రమాదేవి మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారికి సేవచేసుకునే అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నూతన చైర్మన్ పాలడుగు వెంకట రమాదేవి,రాజేంద్ర ప్రసాద్ దంపతులను ఎమ్మెల్యే బడేటి చంటి,మీనా దంపతులు, ఇతర ప్రముఖులు సత్కరించారు. 4వ సారి ధర్మకర్తగా ప్రమాణస్వీకారం చేసిన ఈతకోట శ్రీనివాసరావు కు అభినందనలు వెల్లువెత్తాయి. మిగిలిన ధర్మకర్తలను కూడా పలువురు సత్కరించారు. కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్,ఏఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి,బీజేపి జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, డిప్యూటీ మేయర్లు పప్పు ఉమామహేశ్వరరావు, వందనాల దుర్గాభవానీ, మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జి సతీమణి రేణుక,కో -ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం,ఎస్సెమ్మార్ పెదబాబు,డివిజన్ ఇంచార్జ్ పిల్లారిశెట్టి సంధ్య, పలువురు కూటమి నాయకులు,నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలో చేరిన మాజీ సర్పంచ్ అయ్యప్ప నాయుడు



నరసాపురం,మేజర్ న్యూస్ : మండలంలోని సీతారామపురం సౌత్ మాజీ సర్పంచ్ అడబాల అయ్యప్ప నాయుడు జనసేన పార్టీ సిద్ధాంతాలకు పవన్ కళ్యాణ్ ఆశయాలు, బొమ్మిడి నాయకర్ నాయకత్వానికి ఆకర్షితులై వైసిపి నుండి సుమారు 50 మంది కార్యకర్తలతో జనసేనలో చేరారు.గురువారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్,నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ సమక్షంలో పార్టీలో చేరారు. అయ్యప్ప నాయుడికి నాయకర్ పార్టీ కండువాను కప్పి స్వాగతం పలికారు.

పార్టీలో చేరిన వారు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు ఆకన చంద్రశేఖర్, జిల్లా మత్స్యకార సంఘ అధ్యక్షులు మైల వసంతరావు, మొగల్తూరు సొసైటీ చైర్మన్ నిప్పులేటి తారక రామారావు , ఏఎంసీ వైస్ చైర్మన్ దేశినీడి గంగాధర్ , సీతారామపురం సౌత్ జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు ఇంటి మురళి,అడబాల బాబు మంధపల్లి రాజు,జంపన గణపతిరాజు, జంపన సుబ్బరాజు,పెనుగొండ శ్రీను,కైల మణి,నాని,బన్ను, రావి దొరబాబు,కొండవీటి చంటి,గుత్తుల వాసు,అడబాల రమేష్,అడబాలా సాయి, అడబాలా సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు



టి.నర్సాపురం,మేజర్ న్యూస్ : దసరా మహోత్సవాలలో భాగంగా టీ.నర్సాపురం కనకదుర్గ అమ్మవారిని శుక్రవారం గ్రామ పుర వీధుల్లో ట్రాక్టర్ పై ఊరేగించారు. ఈ ఊరేగింపు కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత 37 సంవత్సరాలుగా ఈ దసరా మహోత్సవాలు దాతల సహకారంతో నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం 38 వ దసరా మహోత్సవాలు ఎప్పటి లాగానే దాతల సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని,అందులో భాగంగా శనివారం ఉత్సవాల్లో ఆఖరి రోజు కావడంతో అఖండ అన్న సమారాధన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారని,వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు.యలమర్తి వెంకటేశ్వరరావు,నిమ్మగడ్డ శ్రీనివాసరావు,నూతి రాంబాబు,నందికొండ రామకృష్ణ,రెడ్డి శ్రీనివాసరావు, గన్నిన ఉమామహేశ్వరరావు, బాలాజీ,కనకేశ్వరరావు,తోపాటు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వైయస్ పాలెంలో భూమి రీ సర్వే అవగాహన ర్యాలీ

– అతిథిగా హాజరైన ఆర్డీవో దాసిరాజు




నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్: మండలంలోని యర్రంశెట్టి వారి పాలెం గ్రామంలో భూమి రీసర్వే కార్యక్రమంపై అవగాహన కల్పించే గ్రామసభ గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం సర్పంచ్ నాగ ముత్యమాంబ అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా రెవెన్యూ డివిజనల్ అధికారి దాసిరాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల భూములు ఎలాంటి వివాదాలు లేకుండా, ప్రభుత్వ రికార్డుల ప్రకారం సక్రమమైన డాక్యుమెంట్లు అందించే విధంగా సర్వే జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు తమ భూసమస్యలను రెవెన్యూ సిబ్బందికి తెలియజేసి,సర్వే బృందానికి సహకరించాలని ఆయన సూచించారు. ఆయన రైతులు సందేహాలను అడిగి వాటికి వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ సిబ్బందికి సర్వే సిబ్బందికిఆదేశించారు.అనంతరం గ్రామస్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి ఐ వివి సత్యనారాయణ, ఏఎంసీ మాజీ చైర్మన్ య ర్రంశెట్టి బాబులు, మండల సర్వేయర్, ఎంపిటిసి ఆకన శ్రీదేవి శ్రీనివాస్, విఆర్ఓ చిరంజీవి సచివాలయం సెక్రటరీ డి రాజుపాల్గొన్నారు. గ్రామస్తులు, రైతులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## రోడ్డుకి గ్రావెల్ పోయారా ? పట్టించుకోని అధికారులు !



బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్: గ్రావెల్ పోయకుండా కాంట్రాక్టర్లు కాలయాపన చేస్తున్నారు. చాలా ప్రాంతాల్లో సీసీ రోడ్లు నిర్మాణం చేస్తున్నారు. బుట్టాయిగూడెంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా సంత మార్కెట్లో వేసిన సీసీ రోడ్డుకి ఇరువైపులా గ్రావెల్ వెయ్యలేదు. రోజులు నెలలు గడుస్తున్న పట్టించుకోనే అధికారులు కరువు అవ్వటంతో కాంట్రాక్టర్లు ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారు. చాలా గ్రామాల్లో సిసి రోడ్లు పోసి రోజులు గడుస్తున్న గ్రావెల్ పోయించడం లేదని అధికారులపై గ్రామస్తులు మండిపడుతున్నారు.రోజులు గడిచే కొద్దీగ్రావెల్ పోయకపోవడంప్రజలందరూ మరిచిపోవడం తో కాంట్రాక్టర్లు బిల్లు చేయించుకొని లబ్ది పొందుతున్నారని ఆయాగ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి సీసీ రోడ్డుకు ఇరువైపులా గ్రావిల్ పోసేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే 'పితాని'



పెనుమంట్ర,మేజర్‌న్యూస్ : దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా విజయదశమి రోజున కనకదుర్గ అమ్మవారిని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం ప్రక్కనే ఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మవారి భవాని దీక్ష మందిరంలో ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. గురు భవాని గంట వాసు ఆధ్వర్యంలో భవాని భక్తులు గత 15 ఏళ్లుగా దీక్షా శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని భక్తి ముక్తికి మార్గమని అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వెలగల బుల్లి రామిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ చింతపల్లి రామకృష్ణ, వరికూటి సాయి కిషోర్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అష్టలక్ష్మిగా వాసవి మాత





– ఏలూరు కాలువలో ఘనంగా తెప్పోత్సవం

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్** : తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో వాసవి మాత అష్టలక్ష్మిగా విశేషాలంకారంలో, ఉత్సవ మూర్తిగా భద్రకాళిగా భక్తులకు దర్శనమిచ్చారు.కుంకు మార్చనలు ప్రతి దివస కళాపములు వైభవంగా నిర్వహించారు.మధ్యాహ్నం మహిళలతోలలితాపారాయణం నిర్వహించారు. నక్షత్ర జపహోమ మములు అష్టోత్తర శతకమల హోమములు,నీరాజనం మంత్రపుష్పం, చతుర్వేద స్వస్తి దర్బారు సేవ తీర్థ ప్రసాద వినియోగం చేయడం జరిగింది.విశేష కార్యక్రమంలో భాగంగా. లక్ష్మీనారాయణ స్వామి వారికి ప్రీతిగా సుదర్శనయంత్రం వేసి విశేష పూజలు చేశారు.ఈకార్యక్రమంలో గౌరవాధ్యక్షులు మారం వెంకటేశ్వం రావు,అధ్యక్షులు కొర్లేపర శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శి నున్న బాలత్రిపుర సుందర రావు, కోశాధికారి భోగవిల్లి రమేష్,ఉత్సవ కమిటీ అధ్యక్షులు వబిలిశెట్టి నటరాజు, ఆలయ కార్యదర్శులు ఆలపాటి సత్యనారాయణ, ఆలపాటి కృష్ణకుమార్ పూర్వాధ్యక్షులు పలువురు డైరెక్టర్లు కార్యవర్గ సభ్యులు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.వాసవి క్లబ్ శ్రీ ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో అమ్మవారి తెప్పోత్సవం ఏలూరు రోడ్‌లోని కాలవగట్టు వద్ద అత్యంత వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు పసుమర్తి అనిల్ సెక్రటరీ మండ పవన్ ట్రెజరర్ మొత్తా శ్రీధర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## తెలగ కాపు జిల్లా కన్వీనర్‌గా దేవి రెడ్డి



**నరసాపురం,మేజర్ న్యూస్** : పట్టణానికి చెందిన వ్యాపారవేత్త దేవి రెడ్డి ధర్మారావు ను తెలగ , కాపు , బలిజ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్‌గా నియమించిన రాష్ట్ర కాపు సంగం అధ్యక్షుడు అమ్మ శ్రీనివాస్ నాయుడు శుక్రవారంఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాలు అందుకున్నట్లు తెలుపుతూ తనను పశ్చిమ గోదావరి జిల్లా కన్వీనర్‌గా నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ తెలగా,కాపు, బలిజ లు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్రస్థాయి కాపు నేతల దృష్టికి అధికార పార్టీ నేతల దృష్టికి తీసుకు వెళతానని ధర్మారావు తెలిపారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తెలగా,కాపు,బలిజ హక్కుల పోరాట సమితి కన్వీనర్ గా దేవి రెడ్డి ధర్మారావు నియమించడం పట్ల మాజీ మంత్రి కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బా రాయుడు, మాజీ ఎమ్మెల్యేలు బండారు మాధవ నాయుడు,కొత్తపల్లి జానకిరామ్, కాపు నేతలు తమ్మిశెట్టి బాబ్జి,కోటిపల్లి సురేష్,పోలిశెట్టి శ్రీనివాస్ , తదితరులు అభినందనలు తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శి 'పగడం' సేవలు ప్రశంస నీయం



**టి.నరసాపురం. మేజర్ న్యూస్:** పంచాయతీ కార్యదర్శిగా 38 ఏళ్ల పాటు సేవలందించిన పగడం నాగేశ్వరావు సేవలు ప్రశంసనీయమని జంగరెడ్డి గూడెం డీఎల్ పి ఒ సుబ్బ రాయన్ అన్నారు. బొర్రంపాలెంలో ఆయన పంచాయతీ కార్యదర్శిగా పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత 38ఏళ్లుగా ప్రభుత్వ ఉద్యోగిగా పలు పంచాయతీల్లో సేవలందించడం హర్షించ దగ్గ విషయమన్నారు. సర్పంచి కలపర్తి వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు నాగేశ్వరావు వంటి కార్యదర్శుల సేవలు ఎంతో అవసరం అన్నారు. 2017 నుంచి జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులుగా సేవలందించడం హర్షణీయమన్నారు. అనంతరం నాగేశ్వరావు దంపతులను వారు ఘణంగా సత్కరించారు. కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం డీఎల్డీవో ఎం.రాజు, టి.నరసాపురం, కామవరపుకోట, పోలవరం ఎంపీడీవోలు నగరాజకుమారి, శ్రీనివాసులు, మణికుమారి పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో మూడో దశ రీసర్వే

**టి.నరసాపురం,మేజర్ న్యూస్:** మండలంలోని బొర్రంపాలెం,తెడ్లెం, శ్రీరామవరం గ్రామాల్లో ఈనెల మూడు నుంచి భూములు రీసర్వే ప్రారంభించినట్లు తహసీల్దార్ సత్యసాయిబాబా తెలిపారు.ఇప్పటికే రైతులకు ఈవిషయం తెలియజేశామని, రీసర్వేకు రైతులు సహకరించాలని తాసిల్దార్ కోరారు.

## దానగుడెం బాధితులకు అండగా ఉంటా

– అడ్వకేట్,జై భీమ్ భారత్ పార్టీ అధ్యక్షులు శ్రావణ కుమార్



**కైకలూరు ,మేజర్ న్యూస్,** దానగూడెం. దళితులపై దాడి ఘటన కేసులో మచిలీపట్నం ఎస్సీ ఎస్టీ కోర్టులో నిందితులకు బెయిల్ రాకుండా వాదనలు వినిపించారు. నిందితుల బెయిల్ వాదనలు సోమవారానికి వాయిదా వేశారు. ఈ సందర్భంగా దానగూడెం బాధితులు దినేష్ కుటుంబ సభ్యులు, దళిత నాయకులు పెద్దలు మచిలీపట్నం కోర్టు దగ్గర జడ శ్రవణ్ కుమార్‌ని కలిసి ఈ కేసులో మాకు అండగా నిలిచిన శ్రవణ్ కి అభినందనలు తెలిపారు. అనంతరం దానగూడెంలో జరిగిన సంఘటనలు వివరిస్తూ ,జరుగుతున్న సంఘటన కూడా శ్రవణ్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బాధితులకు అండగా ఉంటాను దళిత కుటుంబాలకు న్యాయపరంగా చట్టపరంగా మీ పక్షాన పోరాడుతానని హామీ ఇచ్చారు.

## పరిశుద్ధతే ప్రభువుకు దగ్గర చేస్తుంది



**యలమంచిలి, మేజర్ న్యూస్:** క్రైస్తవ భక్తులంతా పరిశుద్ధతను కలిగి ఉండాలని పాస్టర్ రాజేష్ (తాటి పాక )అన్నారు.మండలంలోని యేసు కృపా సువార్త సంఘం చించినా డ అరుంధతి పేటలో శనివారం జరిగిన ఉపవాస ఉజ్జీవ కూడికను. ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ దేవుని వాక్యం అందించారు. ఈ కార్యక్రమంలో యేసు కృపా సువార్త సంఘాల అధ్యక్షులు బ్రదర్ విప్పర్తి రామారావు, స్థానిక సంఘ కాపరి చొప్పల వీర కుమార్, వీ. కె. దాస్,కె. పౌల్ రాజు, వీ. జి. రాజు, పేరిచర్ల పద్మావతి, విప్పర్తి బేబీ, విప్పర్తి వారి పేట, గురువు, పోలవరం, కలగంపూడి యేసు కృపా సువార్త సంఘాల నుంచి క్రైస్తవ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సేవ పథకం సభా ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులు



**నరసాపురం, మేజర్ న్యూస్** : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఉదయం 11 గంటలకు అమరావతిలో ఆటో డ్రైవర్ల సేవలో అనే పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా నరసాపురం నియోజకవర్గంలోని మొగల్తూరు నుండి భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 11 గంటలకు పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏర్పాట్లను శుక్రవారం సాయంత్రం నియోజకవర్గ ప్రత్యేక అధికారి వి వీరభద్రరావు,తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ,మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య, ఎంపీడీవో వీకే వీరభద్రరావు, సీఐ యాదగిరి, పట్టణ ఎస్సై జయలక్ష్మి తదితరులు పరిశీలించారు. ఈ పథకం ద్వారా అర్హులైన ఆటో డ్రైవర్లకు రూ.15వేలు అందించనున్నారు. సభలో రాష్ట్ర ప్రభుత్వ వి ప్ బొమ్మిడి నాయకర్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. ఇతర కూటమి నాయకులు పాల్గొని పథకం ప్రాధాన్యతను వివరిస్తారు. సుమారు 500 మందికి ముఖ్యమంత్రి ప్రారంభించిన అనంతరం చెక్కులు అందిస్తారు.

## శ్రీమద్ది ఆంజనేయస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది



**జంగారెడ్డిగూడెం ,మేజర్ న్యూస్:** శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి ఆలయం శుక్రవారం భక్తుల హనుమన్ నామస్మరణతో మార్మోగింది. పెద్దసంఖ్యలో భక్తులు, భవానీ దీక్షాదారులు బారులుదీరి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు ఆలయం చుట్టూ 108 ప్రదక్షణలు చేసి,మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో ఆర్జిత సేవగా ప్రతి రోజు వేదాశీర్వచనం ఏర్పాటుచేసి,ఈ సేవలో పాల్గొన్న భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించనున్నారు. రాబోవు కార్తీక మాసోత్సవాల సందర్భముగా ఈరోజు రాట ముహూర్తం చేశారు. దేవస్థానంకు వివిధ సేవల, విరాళాల ద్వారా రూ.2,77,908లు సమకూరిందని ఆలయ కార్యనిర్వహణ అధికారిణి ఆర్ వి చందన తెలిపారు. ఆలయానికి వచ్చిన భక్తులకు స్వామివారి నిత్యాన్నదాన సత్రంనందు అన్నప్రసాద వితరణ చేశారు.ఏర్పాట్లను ఏ ఈ చందన పర్యవేక్షించారు.

## జిఎస్టి వల్ల ప్రజలకు మేలు



**కలిదిండి/కైకలూరు, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల తగ్గించిన జిఎస్టి వల్ల ప్రజలకు కలుగు ఉపయోగాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఆదేశాలు మేరకు కలిదిండి సెంటర్‌లో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కలిదిండి మెయిన్ సెంటర్‌లో ఉన్న పలు షాపులకు వెళ్లి కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ తగ్గుదల వల్ల కలుగు ఉపయోగాలను ప్రజలకు వివరించారు. కిరాణా సామాగ్రి రోజువారిప్రజలకు నిత్యవసర వస్తువులు ఆరోగ్యం జీవిత బీమా దుస్తులు పాదరక్షలు మందులు స్టేషనరీ తదితర వస్తువులపై తగ్గిన జిఎస్టి గురించి ప్రజలకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, మండల పార్టీ అధ్యక్షులు పోకల జోగిరాజు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా రత్నారావు, నున్న రమాదేవి, పట్టణ టిడిపి అధ్యక్షులు అస్లాం తట్టిగోళ్ళ నాంచారయ్య, పులి వెంకన్న, రామ్ తుల్లా తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడల్లో నడవాలి



## – ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి

**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్** : స్వాతంత్ర్య సమరయోధులను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరు వారి అడుగుజాడల్లో నడవాలని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి సూచించారు. జాతిపిత మహాత్మాగాంధి, భారతరత్న లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను సంస్థ ప్రాంగణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలకులను ఎదిరించి, తెల్లదొరల వెన్నులో వణుకు పుట్టించిన మహనీయుల కృషి వెలకట్టలేనిదన్నారు. భారత జాతి నిర్మాణంలోను, స్వాతంత్ర్య పోరాట ఉద్యమంలోను రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కీలక పాత్ర పోషించిదని ప్రశంసించారు. స్వాతంత్ర్య ఫలాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. విభిన్న ఆలోచనలు చేస్తూ కొత్త కొత్త ఆవిష్కరణలు రూపొందించి ప్రపంచ యవనికపై భారత్ ఖ్యాతిని ఇనుమడింప జేయాలని సూచించారు. నిట్ తూర్పు ముఖద్వారం వద్దనున్న మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి, ఆచార్యులు డాక్టర్ రాముడు, డాక్టర్ పులి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

**టి.నరసాపురం,మేజర్న్యూస్**: మండలంలోని టి.నరసాపురం, బండివారిగూడెం విద్యుత్తు ఉపకేంద్రాల్లో మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఆయా విద్యుత్తు ఉపకేంద్రాల పరిధి గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్లు జంగారెడ్డిగూడెం విద్యుత్తు ఈఈ ఫీర్ అహ్మదాఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు.

# గాంధీ విగ్రహానికి పాలాభిషేకం



**పాలకొల్లు, మేజర్ న్యూస్** : స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి కమర్షియల్ కాంప్లెక్స్ నందు గల మహాత్మా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహాత్మా గాంధీ జయంతిని జరుపుకోవడం చాలా ఆనందదాయకమని దేశ స్వాతంత్రానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని బిజెపి నాయకులు అన్నారు,చేనేత వస్త్రాలను ప్రోత్సహించడం లో భాగంగా పెద్ద గోపురం వద్ద ఉన్న ఖాదీ బండార్ ను సందర్శించి చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారు, ఈ కార్యక్రమంలోభారతీయ జనతా పార్టీ పాలకొల్లు పట్టణ శాఖ అధ్యక్షులు కొల్లి కొండా ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాలలో యర్రంశెట్టి పద్మారావు, ఉన్నమట్ల కబర్ది, రావూరి సుధ, జక్కంపూడి కుమార్, కొల్లి నరసింహమూర్తి, గవర పవన్ నాయుడు, చెరుకూరి శ్రీనివాసరావు, నాళం బాబి,వేరుకొండ దుర్గాప్రసాద్, బేతి రెడ్డి మల్లికార్జున రెడ్డి, చందాని లక్ష్మీనారాయణ, బైలా శ్రీధర్, బొక్కా నరసింహమూర్తి, ఇనుకొండ శేషాద్రి, అవెన్ జైన్, పవన్ పంతులు, బెల్లంకొండ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పాత కక్షల నేపథ్యంలో యువకుడిపై కత్తితో దాడి



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్**: మండలంలోని బైనేరు వాగు సమీపంలో యాక్టివ్ అఫెండర్ కర్రీ రాజేష్ పై శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తులు చేతులు కాళ్లు కట్టి కత్తితో దాడి చేశారు.

విచక్షణ రహితంగా కత్తితో దాడి చేయడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. వాగు సమీపంలో ఉన్న తుప్పల్లో అతని మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.పోలిసులు ఘటన స్థలానికి చేరుకుని దార్యప్తు చేశారు. పాత నేరస్తుడికి ఇతనికి మధ్య పాత కక్షలు నేపథ్యంలో హత్య జరిగినట్లు ప్రాథమిక అంచాన.నిందితుడు కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా ప్రారంభించిన పిఎం శ్రీ





**పెనుమంట్ర, మేజర్ న్యూస్** : ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా ప్రారంభించిన పిఎం శ్రీ (మినిస్టర్ స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా) పాఠశాలల్లో వివిధ వృత్తి విద్యా కోర్సులు ప్రారంభించి ఒకేషనల్ ట్రైనర్లను నియమించడం జరిగింది. నియోజకవర్గం స్థాయిలో మండలం లోని మార్టేరు ( నెగ్గిపూడి) ఎస్.వి.జి. జిల్లాపరిషత్ హై స్కూల్ లోని ఎంపిక కాబడిన కొందరు విద్యార్థులు ఇంటర్న్ షిప్‌లో పాల్గొన్నారు. వీరంతా పాఠశాల స్థాయి నుండే విద్యార్థులను వివిధ ట్రేడ్స్ లో నిపుణులుగా తీర్చిదిద్దేందుకు శిక్షణ పొందారు. పీఎం శ్రీ స్కూల్ అయిన మార్టేరు ఎస్ వి జి హైస్కూల్లో బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్ ఇన్సూరెన్స్ (బి ఎఫ్ ఎస్ ఐ ) ట్రైనర్‌గా పి.లతాస్పందన, ఎలక్ట్రానిక్స్ ట్రైనర్ గా సిహెచ్.శకుంశలత వ్యవహరిస్తూ సంబంధిత ట్రేడ్లో విద్యార్థులను నిపుణులుగా తీర్చిదిద్దారు. థియరీ బోధించడంతోపాటు దసరా సెలవులు మొత్తం స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ,వివిధ ఎలక్ట్రానిక్ రిపేర్ షాపులలోను ప్రాక్టికల్స్ చేయించి ఇంటర్న్షిప్ నిర్వహించారు. విద్యార్థులందరూ ఈ ఇన్టర్న్ షిప్‌లో ఉత్సాహంగా పాల్గొని తమ వృత్తి నైపుణ్యాలను పెంచుకున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వృత్తి నైపుణ్యాల పెంపుదల విద్యార్థులకు దక్కిన వరమని తమ పాఠశాలను పీఎం శ్రీ క్రింద ఎంపిక చేసి ఒకేషనల్ టీచర్ ని నియమించినందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంటర్నిప్ నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు చేస్తూ 2 ట్రేడ్స్ విద్యార్థులను ట్రైనర్లు సమన్యాయ పరచిన పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు సి హెచ్ వెంకట నరేంద్రను ఒకేషనల్ టీచర్లు పి.స్పందన సిహెచ్ శకుంతలను పలువురు టీచర్స్ అభినందించారు.

# హెల్త్ సెంటర్ కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలి : సిఐటియు



**పెనుగొండ, మేజర్ న్యూస్:** పెనుగొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్సి)లో పారిశుద్ధ్య కార్మికులు మరియు సూపర్వైజర్లు గత ఐదు నెలలుగా బకాయి వేతనాలు, ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) , ఎంప్లాయీ స్టేట్ ఇన్సూరెన్స్ (ఈఎస్ఐ) బకాయిలు చెల్లించకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదనంగా కార్మికులకు వారి పారిశుద్ధ్య పనులకు సంబంధం లేని అదనపు పనులు (రోగులకు సెలైన్లు పెట్టడం, డ్రెస్సింగ్ చేయడం, కుట్లు వేయడం,నర్సుల టిఫిన్లు తెచ్చే పనులు) అప్పగించడం వల్ల పని భారం మరింత పెరిగింది. కొత్త ,పాత ఆసుపత్రుల్లో మొత్తం 45 పడకలు ఉన్నప్పటికీ, 15 నుండి 16 మంది సిబ్బంది చేయవలసిన పనులను కేవలం 8 మంది మాత్రమే నిర్వహిస్తున్నారు.ఈ సమస్యలపై శుక్రవారం ఉదయం సిహెచ్సి సూపరింటెండెంట్ కె.రాంబాబుకు కార్మికులు సమ్మె నోటీసు విడుదల చేశారు. ఈ సందర్భంగా, సెంట్రల్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) నాయకులు సమస్యలు తక్షణం పరిష్కరించమని సూచించారు. మరోవైపు,14 రోజుల్లోపు ఈనెల 17 లోగా సమస్యలు పరిష్కారం కాకపోతే, కార్మికులు విధులను బహిష్కరించి సమ్మెలోకి దిగుతామని హెచ్చరించారు. ఈసమ్మెకు సంబంధించిన బాధ్యత సూపరింటెండెంట్ మరియు జిల్లా అధికారులపై ఉంటుందని సిఐటియు నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, ఎస్కె పాదుషా స్పష్టం చేశారు.

# తగ్గిన జిఎస్టి స్లాబుల అమలు పరిశీలనకు సోనో విజన్ ఆకస్మిక తనిఖీ




## – తగ్గించిన జి.ఎస్.టి స్లాబ్‌ల ప్రకారం అమ్మకాలు జరపాలి
## – జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం,మేజర్ న్యూస్:** భీమవరం పట్టణంలో జువ్వలపాలెం రోడ్డులో ఉన్న సోనో విజన్ షోరూం ను శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ గూడ్స్ అమ్మకాలు ఎలా జరుగుచున్నాయి ఆరా తీశారు. ఇటీవల ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్లు తగ్గించిన శాతానికి మాత్రమే వినియోగదారులకు అమ్మకాలు జరగాలని ఆదేశించారు. అమ్మకాలు జరిపిన వస్తువుల బిల్లులను స్వయంగా పరిశీలించారు. జిఎస్టి తగ్గింపు ధరలకు మించి అమ్మకాలు జరిగినట్టు ఏమైనా తమ దృష్టికి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడైనా ఏ షాపులోనైనను జిఎస్టి స్లాబ్లు అమలు చేయకపోతే ప్రజలు ఫిర్యాదులు చేయాలని అన్నారు. అట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంలో వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ కె.పి.శైలజ, జిఎస్టి అసిస్టెంట్ కమిషనర్ వి.కేదారేశ్వర రావు, సోనోవిజన్ మేనేజర్ రాఘవేంద్రరావు, ఇంచార్జ్ అన్వర్, తదితరులు ఉన్నారు.

# మహాత్మునికి నివాళులర్పించిన చైర్ పర్సన్, కమిషనర్



**నరసాపురం,మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, కమిషనర్ ఎం.అంజయ్య గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ రాష్ట్ర ఎస్ఇసి కమిటీ సభ్యుడిగా పెండ్ర వీరన్న

### – మాజీ సీఎం పార్టీ అధినేత జగన్‌కు కృతజ్ఞతలు



**భీమవరం,మేజర్ న్యూస్** : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ( ఎస్ ఇ సి) మెంబర్ గా ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, పార్టీ ఎంబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు పెండ్ర వీరన్న ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంచార జాతుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులుగా పనిచేస్తున్న నన్ను గుర్తించి గత ప్రభుత్వంలో ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించటం, ప్రతిపక్షంలో కూడా ఆ విభాగానికి రాష్ట్ర అధ్యక్షులుగా నియమించడం జరిగిందన్నారు. నా కష్టాన్ని గుర్తించి ఆయన పెద్ద మనసుతో నన్ను రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా అవకాశం కల్పించినందుకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. రానున్న కాలంలో పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేస్తానని, కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతం చేసి పార్టీ బలోపేతం చేసే విధంగా పనిచేస్తానని ఆయన అన్నారు.నాపై నమ్మకం నమ్మకం పెట్టుకున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి మరొకసారి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాన ని వీరన్న పేర్కొన్నారు.

# పట్టణంలో జీఎస్టీపై అవగాహన



**నరసాపురం,మేజర్ న్యూస్** : పట్టణంలోని పంటి రేవు దగ్గర పవన్ భార్గవ్ హెూండా షోరూంవద్ద జీఎస్టీ 2.0పై అవగాహన కార్యక్రమం. ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు లు నిర్వహించారు. శుక్రవారం జరిగినఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు,నరసాపురం పట్టణ టీడీపీ అధ్యక్షులు-ఏఎంసి చైర్మెన్ జక్కం శ్రీ మన్నారాయణ, ఏఎంసి వైస్ చైర్మన్ దేసినీడి గంగాధర్,ఎక్స్ ఎంపీపీ వాతాడి కనకరాజు, పోలిశెట్టి సాంబ, వనమాల శ్రీనివాస్, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటి కన్వీనర్ – మాజీ ఏఎంసి చైర్మెన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు అధికారి అనంత రామారావు, నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు, శంకు భాస్కర్ నాయుడు, భూపతి మంగయ్య నాయుడు, తిరుమాని శశిదేవి,షేక్ హుస్సేన్, కొప్పాడి సత్యనారాయణ,తిరుమాని గోవిందరాజు, కోరాడ పాపారావు, నాట్ర నరేష్,సమతం వెంకటేశ్వరరావు, నాగిడి రాంబాబు,ముంగడ శివ, ఓడుగు వడ్డికాసులు, జనసేన, టిడిపి ,బీజేపీ, పార్టీల నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

## సూపర్ జిఎస్టి - సూపర్ సేవింగ్స్ లో పాల్గొన్న అధికారులు, నాయకులు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్** : స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ కార్యక్రమం,ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,మున్సిపల్ కమిషనర్ కె.వెంకటరమణ, వ్యవసాయ శాఖ అధికారులు, జీఎస్టీ అధికారులు,కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# భీమవరంలో పీఎంజే జువెల్స్ స్టోర్ ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు



### – 8 రోజుల పెళ్లి,హాఫ్ శారీ ఆభరణాల ప్రదర్శన

**భీమవరం,మేజర్‌న్యూస్** : దక్షిణ భారతదేశంలోని ప్రముఖ లగ్జరీ ఆభరణాల సంస్థ, తమ కలకాలం నిలిచే డిజైన్‌లు, చక్కటి కళాత్మకతకు ప్రసిద్ధి చెందిన పీఎంజే జువెల్స్ భీమవరంలో అధికారికంగా తమ ద్వారాలు తెరిచింది.ఈప్రారంభోత్సవాన్ని శాసనసభ్యులుపులపర్తి రామాంజనేయులు (అంజి బాబు),ఏపీ స్టేట్ హెడ్ హైదర్ అలీ,క్లస్టర్ మేనేజర్ షైక్ గాలి షరీఫ్,స్టోర్ మేనేజర్ ఆలపాటి శ్రీనివాస్ (నాని), సేల్స్ మేనేజర్ సాయి కృష్ణతో పాటు పలువురి సమక్షంలో జరిగింది.ఈ ప్రారంభంతో, పీఎంజే జువెల్స్ ఇప్పుడు భారత్‌లోని 4 రాష్ట్రాల్లో 40 కంటే ఎక్కువ స్టోర్లతో తమ ఉనికిని బలోపేతం చేసుకుంది.ప్రారంభ వేడుకలలో భాగంగా, ఈ బ్రాండ్ భీమవరం స్టోర్‌లో 8 రోజుల పాటు పెళ్లి ,హాఫ్ శారీ ఆభరణాల ప్రదర్శన జరగనుంది.ఈనెల 8వ తేదీ వరకు కొనసాగుతుంది. ఈ ప్రదర్శన వారసత్వ ప్రేరణ పొందిన కలెక్షన్లు,ఆధునిక కళాఖండాల గొప్ప ప్రదర్శనను అందిస్తుంది. ఆభరణాల ప్రియులు తప్పక సందర్శించదగినది ఇది.కొత్తగా ప్రారంభించబడిన ఈ స్టోర్ సంప్రదాయం ,ఆధునిక సొబగులసమ్మేళనంగా ఆలోచనాత్మకంగా రూపొందించబడింది. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ పీఎంజే జువెల్స్ భీమవరం స్టోర్‌ను ప్రారంభించడం,8 రోజుల పెళ్లి,హాఫ్ శారీ ఆభరణాల ప్రదర్శనను ప్రకటించడం ఆనందంగా ఉంది. ఆరు దశాబ్దాల వారసత్వంతో,పీఎంజే జువెల్స్ విశ్వాసం,సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తోంది. ఈ స్టోర్ వారి కళాత్మకత నిబద్ధతను ప్రతిబింబిస్తుంది, ప్రతి ఆభరణాన్ని సాంస్కృతిక ,భావోద్వేగ ప్రాముఖ్యత కలిగిన కళాఖండంగా మారుస్తుందని పేర్కొన్నారు. పీఎంజే జువెల్స్ ఏపీ స్టేట్ హెడ్ హైదర్ అలీ, క్లస్టర్ మేనేజర్ కందకూరు అరవింద్ కుమార్ మాట్లాడుతూ నూతన స్టోర్‌కు కస్టమర్లను స్వాగతించడం మాకు ఆనందంగా ఉంది. పీఎంజే ఎల్లప్పుడూ సొబగు ,అర్థాన్ని మిళితం చేసే ఆభరణాల ద్వారా జీవితంలోని ప్రత్యేక సందర్భాలను ఘనంగా జరుపుకోవడానికి ఎల్లప్పుడూ ముందుంటుంది. స్టోర్ మేనేజర్ ఆలపాటి శ్రీనివాస్ (నాని) మరింతగా వ్యాఖ్యానిస్తూ, పీఎంజే జువెల్స్‌ను నిర్వచించే కళాత్మకతను ప్రదర్శించడమే మా విధానం. ప్రతి సృష్టి మా కస్టమర్‌ల ప్రియమైన జ్ఞాపకాలలో ఒక భాగంగా ఉండేలా సూక్ష్మంగా చేతితో రూపొందించబడింది.60 సంవత్సరాలకు పైగా,పీఎంజే జువెల్స్ అత్యుత్తమ నాణ్యత, వ్యక్తిగతీకరించిన సేవ,వారి అవుట్‌లెట్‌లలో అధునాతన డైమండ్ టెస్టింగ్ మెషీన్ల ద్వారా పూర్తి పారదర్శకతను అందిస్తూ, ఆర్డర్‌పై తయారు చేయబడిన లగ్జరీ ఆభరణాలకు పర్యాయపదంగా ఉన్నాయన్నారు. భీమవరం ప్రదర్శన అందరినీ ఆకర్షిస్తుందని, పీఎంజే జువెల్స్‌ను విలువైన ఆభరణాల కోసం విశ్వసనీయ గమ్యస్థానంగా మారుస్తాను మనస్ఫూర్తిగా భావిస్తున్నారు.

# సనాతనమే మన ధర్మం



### – హిందువులంతా ఏకం కండి
### – ఓ హిందూ మేలుకో పిలుపు నిచ్చిన శివ అఘోరి

**ఏలూరు,మేజర్ న్యూస్:** హిందుత్వం పై దాడికి పొంచి ఉన్న శక్తులు అణచి వేసేందుకు సనాతన ధర్మం పరి రక్షణ కోసం హిందువులు ఏకం కావాలని సనాతన హిందూ ధర్మ సహ ప్రచార అధ్యక్షులు, బాబా శివ ఆఘోరి పిలుపునిచ్చారు. ఏలూరు లో విజయదశమి సందర్భంగా ఓ హిందూ మేలుకో పేరిట అన్ని వర్గాల సమక్షంలో ఆయన ఓ కార్యక్రమం ఆరంభించారు.సనాతన హిందూ ధర్మం, హిందువుల జాగృతి కోసం ప్రతి ఒక్కరూ నడుంబిగించాలని కోరారు. దీనిలో భాగం గానే ఆర్. ఎస్ ఎస్ ఆవిర్భావ నాడే హిందువులను మరింత జాగృతి పరచ్చేందుకు ముందుకు వచ్చానని ఈ సంకల్పంకు మద్దతు ఇచ్చి ఇకముందు జరిగే కార్యక్రామాలను విజయవంతం చేయాలని శివ అఘోరి కోరారు. ఇవాళ ఉన్న పరిస్థితి లలో హిందూ దేవాలయాల పై, హిందువుల పై దాడులు జరుగు తున్న కొందరు మ్నాం దాల్చడం సరికాదని, ఇకముందు హిందువుల సంరక్షణ, గో సంరక్షణ ను భాద్యత గా తీసుకోవాలని స్వదేశీ జాగరణ్ మంచ్ అధ్యక్షులు రామనపూడి శివ ప్రసాద్ కోరారు. హిందూ పరిరక్షణ కోసం రామం రావణ బ్యానర్ తో చిత్రం నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు నిర్మాత, రచియిత దాసరి సారధి ప్రకటించారు. హిందూలని జాగృతం చేసేందుకు సరికొత్త ప్రయత్నం ను న్యాయవాది జిల్లెళ్ల మూడి వరప్రసాద్ స్వాగతించారు.ఓ హిందూ మేలుకో కార్యక్రమం లో జి ఎన్ వి సత్యనారాయణ, జంగా లక్షణరావు, వానపల్లి జాన్సీ కుమారి పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి ఘన నివాళులు



**జంగారెడ్డిగూడెం ,మేజర్ న్యూస్:** జాతి పిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో మహాత్మా గాంధీ చిత్రపటానికి చైర్ పర్సన్ బత్తిన లక్ష్మీ పూలమాలవేసి నివాళులర్పించారు. గాంధీ మన దేశానికి స్వాతంత్రము కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరిస్తూ ఆయన గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వై.సి.పి నాయకులు బత్తిన చిన్న, ఇతర నాయకులు,వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, కౌన్సిలర్స్ సర్వశ్రీ,చిటికెల అచ్యుత రామయ్య,నంబూరి రాజు,వలవల తాతాజీ ,కో ఆప్షన్ సభ్యులు వెంపా ఐజాక్,మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### సెయింట్ జాన్స్ ఒకేషనల్ సంస్థ చే విద్యార్థులకు సహాయం



**లింగపాలెం మేజర్ న్యూస్:** లింగపాలెం మండలం రంగాపురం గ్రామంలో సెయింట్ జాన్స్ ఒకేషనల్ సెంటర్ నందు వ్యవస్థాపకులు ఆస్ట్రియా దేశంలో సేవ చేస్తున్న రెవరెండ్ ఫాదర్ కె.యోహాను అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఎంతోమంది చదువుకునే పిల్లలకు సంవత్సరానికి రెండు సార్లు తమ వంతు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. పదో తరగతిలోపు చదువుకునే విద్యార్థులకు రూ.4వేలు 10వ తరగతి నుండి పైన చదువుకునే విద్యార్థులకు రూ.8వేలు,విభిన్న ప్రతిభవంతులకు రూ.5వేలు చొప్పున 70 మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తున్నామని తెలిపారు.సెయింట్ జాన్స్ ఒకేషనల్ సెంటర్ నందు టైలరింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ శిక్షణ వంటి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముసునూరు రాము, మండల విద్యాశాఖ అధికారి కే రామారావు,సిస్టర్ లూర్దు మేరీ,ఆర్గనైజర్ కే జాన్ రాజ్,ఎస్ రవికుమార్, టి.రమేష్, కే శ్రీను, ఎస్ జాన్ ,జి రాజేష్ ,ఎం జీవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.